**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది:12.04.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. సీనియర్ బీజేపీ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్ లో ఈ రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.
2. ప్రముఖ సినీ నేపథ్య గాయని ఆశా భోస్లే మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు.
3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలో 'నారీ శక్తి వందన్ సమ్మేళనం'ను ఉద్దేశించి ప్రసంగిస్తారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో ఈ రోజు జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కు - లక్నో సూపర్ జెయింట్స్ 165 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

.........................................................

## EVE. PM - WB RALLY

సీనియర్ బీజేపీ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్ లో ఈ రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సిలిగురిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ మోదీ అధికార తృణమూల్ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఉత్తర బెంగాల్ అభివృద్ధికి బడ్జెట్‌ను కేటాయించడంలో విఫలమైన టీఎంసీ ప్రభుత్వం, మదరసాల కోసం ఆరు వేల కోట్ల రూపాయలను కేటాయించిందని ఆరోపించారు. టీఎంసీ అనుసరిస్తున్న రాజకీయాల కారణంగా ఈ ప్రాంతం పర్యాటక, రవాణా, పారిశ్రామిక రంగాలలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని అన్నారు.

బైట్ ............

ఉత్తర బెంగాల్‌లోని టీ ఎస్టేట్ కార్మికుల, ఆదివాసీ సామాజిక వర్గాల సంక్షేమాన్ని టీఎంసీ విస్మరించిందని ప్రధానమంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్రాంతంలో ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, విశ్వవిద్యాలయాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

పశ్చిమ బెంగాల్‌లోకి జరుగుతున్న చొరబాట్లపై ప్రధానమంత్రి ఆందోళన వ్యక్తం చేస్తూ... టీఎంసీ ప్రభుత్వం చొరబాటుదారులను - తమ ప్రత్యేక ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని మోదీ ఆరోపించారు.

........NSD

**BJP-SHIVRAJ SINGH**

బీహార్‌లో శాసనసభ పక్ష నాయకుడి ఎన్నికకు సీనియర్ నాయకుడు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను భారతీయ జనతా పార్టీ కేంద్ర పరిశీలకుడిగా నియమించింది. పార్టీ పార్లమెంటరీ బోర్డు  ఈమేరకు నిర్ణయం తీసుకుంది.

........NSD

**PREZ-ASHA BHOSLE**

దిగ్గజ సినీ నేపథ్య గాయని ఆశా భోస్లే మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతి సంగీత ప్రపంచంలో తీరని లోటును మిగిల్చిందని పేర్కొన్నారు. ఆమె మరణం సంగీత ప్రియులకు తీరని లోటని, ఆమె సంగీతం ఎప్పటికీ సజీవంగా ఉంటుందని ముర్ము అన్నారు.

........NSD

**PM-ASHA BHOSLE**

ప్రఖ్యాత సినీ నేపథ్య  గాయని ఆశా భోస్లే మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ, భారతదేశం గర్వించదగ్గ అత్యంత ప్రతిభావంతమైన గాయనులలో ఆశా భోస్లే ఒకరని కొనియాడారు.

దశాబ్దాల కాలం పాటు సాగిన ఆమె అసాధారణ సంగీత ప్రస్థానం దేశ సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హృదయాలను హత్తుకుందని అన్నారు. ఆమె పాడిన మధురమైన, ఉత్సాహభరితమైన, పాటల్లో కాలాతీతమైన ప్రతిభ కనిపిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. ఆమెతో తనకు ఉన్న పరిచయాన్ని జ్ఞాపకాలను తాను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటానని మోదీ తెలిపారు. ఆశా భోస్లే కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రియులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె గానం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుందని ఆమె పాటలు ప్రజల జీవితాల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయని ప్రధాని ఆకాంక్షించారు.

........NSD

## ASHA BHOSLE TRIBUTE

ప్రముఖ గాయని, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత ఆశా భోస్లే మరణవార్త విన్న తర్వాత నివాళులు వెల్లువెత్తుతున్నాయి. ఆమె మృతి పట్ల మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆమె మధురమైన స్వరం, వివిధ రకాల సంగీత శైలులను అలవోకగా పాడగలిగే సామర్థ్యం, భారతీయ సంగీతానికి ఆమె అందించిన విస్తృతమైన సహకారం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులపై చెరగని ముద్ర వేశాయని కొనియాడారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆశా భోస్లే మరణానికి సంతాపం తెలుపుతూ, ఆమె స్వరాన్ని 'సంగీతానికి ఆత్మ'గా అభివర్ణించారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 'X' వేదికగా స్పందిస్తూ.. ఆశా భోస్లే అసాధారణ ప్రతిభను కొనియాడారు. సంగీత ప్రపంచంలో ఆమె తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్నారని పేర్కొంటూ ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.

ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే ఆశా భోస్లే మరణం పట్ల తీవ్ర దుఃఖాన్ని వ్యక్తం చేశారు. ఆమె సంగీతం అజరామరమని, అది ఎప్పటికీ మనతోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

సినిమా, సంగీత ప్రపంచానికి చెందిన హేమమాలిని, ఊర్మిళా మాతోండ్కర్, ఏ.ఆర్. రెహమాన్, శంకర్ మహదేవన్, అక్షయ్ కుమార్, రోను మజుందార్ తదితర ప్రముఖులు కూడా ఆమె మృతికి విచారం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.

........NSD

**PM-NARI SHAKTI SAMMELAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలో 'నారీ శక్తి వందన్ సమ్మేళనం'ను ఉద్దేశించి ప్రసంగిస్తారు. భారతదేశ అభివృద్ధి పథంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో ఈ జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నారు. పంచాయతీల నుండి పార్లమెంటు వరకు అన్ని స్థాయిలలో పాలన, నాయకత్వంలో పెరుగుతున్న మహిళల పాత్రను ఈ సమ్మేళనం చాటిచెప్పనుంది. అలాగే, నిర్ణయాధికార ప్రక్రియలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం పునరుద్ఘాటిస్తుంది.

ప్రభుత్వ, విద్యా, సైన్స్, క్రీడలు, మీడియా, సామాజిక సేవ, సాంస్కృతిక వంటి వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో మహిళల పాత్రను ఈ సమ్మేళనం ప్రముఖంగా ప్రస్తావిస్తుంది. ఈ చట్టం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లను రిజర్వ్ చేయడానికి వీలు కల్పిస్తుంది.

........NSD

**TRIPURA- COUNCIL POLLING**

త్రిపుర గిరిజన ప్రాంతాల స్వయంప్రతిపత్తి జిల్లా - మండలి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈశాన్య రాష్ట్రంలోని మొత్తం ఎనిమిది జిల్లాల్లో పోలింగ్ నిర్వహించగా, ఓటింగ్ సజావుగా సాగేలా 1,257 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పశ్చిమ త్రిపుర, సిపాహిజాల, గోమతి జిల్లాల్లో మహిళలు, వృద్ధులు మొదటిసారి ఓటు వేస్తున్న యువతతో పోలింగ్ కేంద్రాలు కిటకిటలాడాయి. ఉదయం 9 గంటల సమయానికే సుమారు 21.5 శాతం ఓటింగ్ నమోదైంది.

ఖుముల్వంగ్ సమీపంలోని ఒక పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో స్వల్ప అంతరాయం కలిగినప్పటికీ, అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించారు.

........NSD

## EVE. IPL TARGET

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో ఈ రోజు జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కు - లక్నో సూపర్ జెయింట్స్ 165 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన **గుజరాత్ టైటాన్స్ - కడపటి సమాచారం ప్రకారం ........... ఓవర్లలో ......వికెట్ నష్టానికి ......... పరుగులు** చేసింది.

తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. లక్నో జట్టులో ఐడెన్ మార్క్ రమ్ 30 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీశాడు.

........NSD

**SHUKLA :: MADHVI EP-I 12.04.2026**

## ASHA BHOSLE TRIBUTE

Tributes are pouring in following the passing of legendary singer and Padma Vibhushan awardee Asha Bhosle. Maharashtra Governor Jishnu Dev Varma expressed condolences on her demise, noting that her melodious voice, her ability to sing different genres of music, and her vast and varied contribution to Indian music have left an indelible mark on generations of music lovers in India and across the world. He stated that her famous song 'Jo Bhi Hai Bas Yehi Ek Pal Hai' had become the philosophy of her life.

Maharashtra Chief Minister Devendra Fadnavis condoled the demise of Asha Bhosle, terming her voice as the soul of music. Underscoring her versatile style of music, he recalled an event where Asha Bhosle made him sing one of her most famous songs, 'Abhi Na Jao Chhod Kar'.

Union Minister Nitin Gadkari, in a post on 'X', noted Asha Bhosle's exceptional talent and said that she carved out a distinct identity for herself on the musical horizon, while expressing grief over her passing.

Deputy Chief Minister Eknath Shinde expressed grief over Asha

Bhosle's passing and asserted that her music will be with us forever, as it is immortal.

Deputy Chief Minister Sunetra Pawar termed the death of Asha Bhosle as the end of a golden era in the musical world.

Maharashtra Minister of Cultural Affairs Ashish Shelar, BJP state chief Ravindra Chavan, and NCP(SP) supremo Sharad Pawar, among others, have expressed grief over the passing of the legendary Asha Bhosle.

Personalities from the film and music world, including Hema Malini, Urmila Matondkar, A. R. Rahman, Shankar Mahadevan, Akshay Kumar, Ronu Majumdar, and others, are also expressing grief over her demise.

**ANKITA APTE/ MUMBAI/ MAIL/ 1430**

**SHUKLA DP-I 12-04-2026**

**PM-ASHA BHOSLE**

Prime Minister Narendra Modi expressed sadness over the demise of Legendary singer Asha Bhosle. In a social media post Mr Modi said that the Asha Bhosle was one of the most iconic and versatile voices India has ever known. He said that her extraordinary musical journey, spanning decades, enriched the country's cultural heritage and touched countless hearts across the world. The Prime Minister said that be it her soulful melodies or vibrant compositions, her voice carried timeless brilliance. Mr Modi said that he would always cherish the interactions he had with her. The Prime Minister expressed condolences to her family, admirers and music lovers and expressed hope that she would continue to inspire generations and her songs would forever echo in people’s lives.

**AKSHIT/1424**

**SHUKLA :: MADHVI EP-I 12.04.2026**

**EVE. PM - WB RALLY**

Senior BJP leader and Prime Minister Narendra Modi alleged that the ruling Trinamool Congress (TMC) allotted six thousand crore rupees for Madrasas while failing to provide a budget for the development of North Bengal. Addressing a public rally at Kawakhali in Siliguri today, Mr Modi stated that the region has been neglected in the tourism, connectivity, and industrial sectors, accusing the TMC of engaging in appeasement politics.

The Prime Minister further alleged that the TMC has ignored the welfare of tea garden workers and the Adivasi community in North Bengal. Mr Modi assured the residents that, if voted to power in the state government, BJP government would prioritize the construction of hospitals, medical colleges, and universities in the region. Highlighting local talent, he referred to Padma Award nominee Nagendranath Roy for his contributions

to the Rajbanshi language, and Siliguri resident Richa Ghosh, a prominent cricketer and member of the recent World Cup-winning Indian women's team.

Mr Modi noted that while a one-lakh-crore-rupee fund has been allocated for the development of Adivasi communities nationwide, the TMC has failed to utilize these funds or implement piped drinking water projects in West Bengal's tribal areas. He also assured the Matua and Namasudra communities that they would receive citizenship under the CAA once the BJP comes to power in the state.

Concluding his speech, the Prime Minister raised concerns regarding infiltration into West Bengal, alleging that the TMC is using infiltrators as a dedicated vote bank.

**KALYAN LAHA/ KOLKATA/ MAIL/1423**

**SHUKLA DP-I 12.04.2026**

**SHUKLA EP-I 12-04-2026**

**PREZ-ASHA BHOSLE**

President Droupadi Murmu expressed condolences on the passing away of legendary singer Asha Bhosle. In a social media post, the President said that her demise has created a huge void in the world of music. President Murmu said that Asha Bhosle's legendary career as an iconic singer has defined an era of music in India. The President said that the late singer led her life on her own terms as an artist and as an individual. She added that Asha Bhosle enriched Indian music for decades with her melodious and timeless voice. President Murmu said that her demise is an irreparable loss to music lovers and asserted that her music will live forever.

**AKSHIT/RISHU/1513**

**SWATI EP-II 12.04.2026**

**EVE. IPL TARGET**

In IPL Cricket, Lucknow Super Giants have set a target of 165 runs

for Gujarat Giants at the Ekana Cricket Stadium in Lucknow. In reply, Gujarat were _______ for _____ in _______ overs, when reports last came in. Earlier, put into bat, Lucknow Super Giants scored 164 for the loss of eight wickets in their allotted 20 overs. Aiden Markram was the top scorer with 30 runs. For Gujarat, Prasidh Krishna led the bowling attack with an impressive four wicket haul.

In another match, Mumbai Indians will face Royal Challengers Bengaluru at the Wankhede Stadium in Mumbai this evening. The match is scheduled to start at 7:30 PM. <><><>

**RUPESH/NET/1550 HRS**

**SWATI EP-I 12.04.2026**

**BJP-SHIVRAJ SINGH**

The Bharatiya Janata Party has appointed senior leader and Union Agriculture Minister Shivraj Singh Chouhan as the central observer for the election of the legislative party leader in Bihar. The decision was taken by the party’s Parliamentary Board. <><><>

**AKSHIT/RISHU/1517**

**SWATI EP-I 12-04-2026**

**PM-NARI SHAKTI SAMMELAN**

Prime Minister Narendra Modi will address Nari Shakti Vandan Sammelan in New Delhi tomorrow. The National level conference is being organised to reinforce the commitment towards greater participation of women in shaping India’s development trajectory. It will highlight the increasing role of women in governance and leadership across all levels, from Panchayats to Parliament. The programme will also underscore the importance of enhanced representation of women in decision-making processes.

Women achievers from diverse fields will attend the event, along with representatives from different sectors such as government, academia, science, sports, entrepreneurship, media, social work and culture. The Sammelan will highlight the role of women in India’s journey towards becoming a developed nation by 2047.

In September 2023, Parliament passed the ‘Nari Shakti Vandan Adhiniyam’ to enhance women’s representation in legislative bodies. The Act provided for reservation of one-third of seats for women in Lok Sabha

and State Legislative Assemblies. With a focus on implementation of women's reservation across the country, a Parliament session will be convened from the 16th of this month. <><><>

**PRIYA/1627 HRS**

**SWATI::LAXMI EP-I 12.04.2026**

**TRIPURA- COUNCIL POLLING**

Voting concluded peacefully for election to the Tripura Tribal Areas Autonomous District Council (TTAADC). Polling was held across all eight districts of the northeastern state, with 1,257 booths set up to ensure smooth voting. Long queues of voters including, women, elderly and first-time voters were seen at polling stations in West Tripura, Sepahijala and Gomati districts. A minor disruption was reported at a polling station near Khumulwng due to an Electronic Voting Machine (EVM) malfunction, which was quickly resolved.

The tribal council comprises two-third of the state's total geographical area and is home to around 15 lakh people, mostly indigenous tribes.<><><>

**SUMAN BHATTACHARJEE/AGARTALA/MAIL/PTI/1636 HRS.**